RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 05 సోమవారం 11 - 08 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## హైదరాబాదులో నీటి ముంపు ప్రాంతాల్లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి

- హైదరాబాద్‌లో భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయం
- ముంపు ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆకస్మిక పర్యటన
- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి అమీర్‌పేట్‌లోని గంగుబాయి బస్తీ, బుద్ధ నగర్‌తో పాటు పలు లోతట్టు ప్రాంతాలను సందర్శించారు
- అమీర్‌పేట్ గంగుబాయి బస్తీ, బుద్ధ నగర్‌లో క్షేత్రస్థాయి పరిశీలన
- స్థానికులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న సీఎం
- సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ యంత్రాంగం సూచన
- వరద నివారణ చర్యలపై అధికారులకు సూచనలు
- వీలైనంత త్వరగా శాశ్వత పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు



భాగ్యనగరంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. దీనికి తోడు వాతావరణ శాఖ మరోసారి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించడంతో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రంగంలోకి దిగి, హైదరాబాద్‌లోని నీటి ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి అమీర్‌పేట్‌లోని - మిగతా 2 లో

### బెంగళూరులో సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లతో కలిసి

## ప్రధాని మోదీ మెట్రో రైడ్

- బెంగళూరు ఎల్లో లైన్ మెట్రో ప్రారంభోత్సవంలో ఆసక్తికర దృశ్యం
- ప్రధాని మోదీతో సీఎం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ ఆప్యాయ సంభాషణ
- మెట్రోలో ప్రధానికి ఇరువైపులా కూర్చుని ముచ్చటించిన కాంగ్రెస్ నేతలు
- రాజకీయ విమర్శలు పక్కనపెట్టి నవ్వుతూ కనిపించిన నేతలు
- టెక్ హబ్ ఎలక్ట్రానిక్స్ సిటీని కలుపుతూ ఎల్లో లైన్ మెట్రో ప్రారంభం



కర్ణాటక రాజధాని బెంగళూరులో ఆసక్తికర దృశ్యం ఆవిష్కృతమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తరచూ తీవ్ర విమర్శలు చేసే కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు... ఆయనతో ఎంతో ఆప్యాయంగా, - మిగతా 2 లో

## జనసేన కేంద్ర కార్యాలయంలో ల్యాండ్ అయిన తెలంగాణ మంత్రులు

- మంగళగిరిలో జనసేన పార్టీ కార్యాలయంలోని తెలంగాణ మంత్రులు
- ప్రైవేటు కార్యక్రమం కోసం మంగళగిరి వచ్చిన తెలంగాణ మంత్రులు
- జనసేన పార్టీ కార్యాలయం హెలిప్యాడ్‌లో దిగిన హెలికాప్టర్
- ఉప ముఖ్యమంత్రి భట్టి బృందానికి పవన్ కల్యాణ్ తరఫున స్వాగతం
- స్వాగతం పలికిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ హరిప్రసాద్
- తిరుగు ప్రయాణంలో మంత్రులకు కొండపల్లి బొమ్మలు బహూకరించిన జనసేన నేతలు
- భట్టితో పాటు మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, పొంగులేటి తదితరుల హాజరు


2 లో

## బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

- కాషాయ దళంలో చేరిన గువ్వల బాలరాజు
- హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో కండువా కప్పి
- ఆహ్వానించిన బీజేపీ రాష్ట్ర చీఫ్
- గువ్వలతో పాటు మరికొందరు నియోజకవర్గ
- నేతలు కూడా బీజేపీలో చేరిక
- బీఆర్ఎస్‌లో సరైన గుర్తింపు లేదనే అసంతృప్తితో ఉన్న గువ్వల
- ఆయన చేరికతో తమ పార్టీ మరింత బలపడుతుందన్న బీజేపీ నేతలు
- కొద్దిరోజులుగా కొనసాగుతున్న రాజకీయ ఊహాగానాలకు ముగింపు


2 లో

## ఆపరేషన్ సిందూర్ విజయం వెనుక దేశీయ సాంకేతికత

- మేక్ ఇన్ ఇండియా: ప్రధాని మోదీ
- ఆపరేషన్ సిందూర్ గురించి ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు
- ఈ ఆపరేషన్ విజయంలో సాంకేతిక, మేక్ ఇన్ ఇండియా పాత్ర ఉందని వెల్లడి
- దేశీయ టెక్నాలజీ, మేక్ ఇన్ ఇండియా కొన్ని గంటల్లో పాకిస్థాన్‌ను మోకరిల్లేలా చేశాయన్నారు మోదీ
- పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలను నాశనం చేయడంలో దాని సామర్థ్యాన్ని ప్రదర్శించిందని స్పష్టం చేశారు
- ప్రస్తుతం భారత్ ప్రపంచంతో పోటీ పడుతోందని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు
- బెంగళూరు మెట్రో రైలు ఎల్లో లైన్‌ను ప్రధాని మోదీ ఆదివారం ప్రారంభించారు
- నగరంలోని ఐటీహబ్‌ను అనుసంధానించే అనేక కారిడార్లలో ట్రాఫిక్ రద్దీని తగ్గించే లక్ష్యంతో దీన్ని తీసుకొచ్చారు



‘ఆపరేషన్ సిందూర్’ విజయం వెనుక భారతీయ సాంకేతికత, మేక్ ఇన్ ఇండియా ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. దేశీయ టెక్నాలజీ, మేక్ ఇన్ ఇండియా కొన్ని గంటల్లో పాకిస్థాన్‌ను మోకరిల్లేలా చేశాయన్నారు. ‘ఆపరేషన్ సిందూర్’ సందర్భంగా ప్రపంచం మొదటిసారిగా భారతదేశం తాలుకా కొత్త ముఖాన్ని చూసిందని, పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలను నాశనం చేయడంలో దాని సామర్థ్యాన్ని ప్రదర్శించిందని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ బెంగళూరులో పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ క్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు. “ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం విజయవంతమైంది. మన భూభాగానికి అవతల చాలా కిలోమీటర్లు చొచ్చుకెళ్లి మరీ - మిగతా 2 లో

### ఏపీలో ఎటూ తేలని ఇంజినీరింగ్ కౌన్సెలింగ్

## ఆందోళనలో విద్యార్థులు



రాష్ట్రంలో స్థానిక, స్థానికేతర సమస్యతో ఇంజినీరింగ్ రెండోవిడత కౌన్సెలింగ్ వాయిదా పడింది. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది. మరోవైపు మొదటి విడతలో సీట్లు పొంది, కాలేజీల్లో రిపోర్ట్ చేసినవారు వెంటనే చేరాలని యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయి. కొన్నిచోట్ల హాస్టల్ సదుపాయం కావాలంటే ముందుగానే డబ్బులు చెల్లించాలని, లేదంటే వసతి ఉండదని చెబుతున్నాయి. ఫలితంగా విద్యార్థులు ఏంచేయాలో - మిగతా 2 లో

- స్థానిక, స్థానికేతర కోటాపై హైకోర్టులో కేసు
- పరిష్కారం ఎప్పటికో తెలియక విద్యార్థుల వారి తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది
- తొలివిడతలో సీట్లు పొందినవారు చేరాలంటున్న యాజమాన్యాలు
- మొదటి విడతలో సీట్లు పొంది, కాలేజీల్లో రిపోర్ట్ చేసినవారు వెంటనే చేరాలని యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయి
- ఇంజనీరింగ్ సీట్ల కేటాయింపును వాయిదా వేసిన సాంకేతిక విద్యాశాఖ ‘హైకోర్టు ఆదేశాలతో కేటాయింపులు ఆలస్యమవుతాయి
- విద్యార్థులు ఏంచేయాలో తెల్చుకోలేకపోతున్నారు

## చిన్న పట్టణాలకూ ఐటీ... కేసీఆర్ విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలన్న కేటీఆర్


2 లో

- ఆదిలాబాద్ ఐటీ టవర్ నిర్మాణంపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ స్పందన
- చిన్న పట్టణాలకు కూడా ఐటీ విస్తరణను కొనసాగించాలని ప్రభుత్వానికి సూచన
- కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే టైర్-2 నగరాల్లో ఐటీ హబ్‌లకు శ్రీకారం
- స్థానిక యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా ఐటీ టవర్ల నిర్మాణం

## ‘ఓటు చోరీ’కి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రచారం

- ఈసీపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపణలు
- ఈ క్రమంలో ఓటు చోరీ అంశంపై వెబ్ పేజీ ప్రారంభించిన పార్టీ
- వెబ్ పేజీలో ప్రజలు ఈసీ నుంచి జవాబుదారితనం, డిజిటల్ ఓటరు జాబితాల కోసం రాహుల్ చేస్తున్న డిమాండ్ కు మద్దతు తెలియజేయడానికి నమోదు చేసుకోవచ్చు
- భారత ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి మాతో చేరండి” అని పోర్టల్ లో సందేశం ఉంది
- ఓటు చోరీకి వ్యతిరేకంగా తమతో కలిసిరావాలని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ అందులో మేసేజ్



కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న ‘ఓటు చోరీ’ ఆరోపణలపై దేశవ్యాప్త ప్రచారానికి హస్తం పార్టీ శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో ఒక వెబ్ పేజీని ప్రారంభించింది. ఓటు చోరీకి వ్యతిరేకంగా ఆ వెబ్ పేజీలో రిజిస్టర్ చేసుకోవాలని దేశ ప్రజలను విజ్ఞప్తి చేసింది. ఆ వెబ్ పేజీలో ప్రజలు ఈసీ నుంచి జవాబుదారితనం, డిజిటల్ ఓటరు జాబితాల కోసం రాహుల్ చేస్తున్న డిమాండ్ కు మద్దతు తెలియజేయడానికి నమోదు చేసుకో వచ్చు. ఈ పోర్టల్ లింక్ పై క్లిక్ చేసి ‘ఓటు చోరీ రుజువు, ఈసీ జవాబుదారితనం, డిజిటల్ ఓటరు జాబితా డిమాండ్’ - మిగతా 2 లో

## డోలీ రహిత ఏజెన్సీనే ప్రభుత్వ లక్ష్యం

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- గిరిజన ప్రాంతాల్లో రహదారులు లేక అల్లాడుతున్న ప్రజలు
- గిరిజన ప్రాంత ప్రజలు డోలీ కష్టాలు పడుతూనే ఉన్నారు
- పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పెషల్ ఫోకస్ పెట్టారు
- గిరిజన ప్రాంతాల్లో అడవిబాట పేరిట కొత్త రోడ్లు ,ఇప్పటికే ప్రారంభించిన పనుల్లో వేగం పెంచాలని పవన్ సూచించారు
- 625 గిరిజన ప్రాంతాలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు



గిరిజన ప్రాంతాల్లో రహదారులు లేక ఇప్పటి ప్రజలు అల్లాడుతున్న విషయం తెలిసిందే. ఇక గర్భిణిల ప్రసవ వేదన అయితే చెప్పాల్సిన పని లేదు. ఆస్పత్రికి వెళ్లేలోపే పండంటి బిడ్డకు జన్మనిచ్చిన ఘటనలు సైతం ఈ రాష్ట్ర ప్రజలు చాలా చూశారు. ప్రభుత్వాలు మారుతున్నా ఇప్పటికీ గిరిజన ప్రాంత ప్రజలు డోలీ కష్టాలు పడుతూనే ఉన్నారు. దీంతో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఆ శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.గిరిజన ప్రాంతాల్లో అడవిబాట పేరిట కొత్త రోడ్లు నిర్మించాలని.. ఇప్పటికే ప్రారంభించిన పనుల్లో వేగం పెంచాలని పవన్ సూచించారు. 625 గిరిజన ప్రాంతాలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. డోలీ రహిత ఏజెన్సీనే ప్రభుత్వ లక్ష్యమని, - మిగతా 2 లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY తెలుగు దినపత్రిక
సోమవారం 11 - 08 - 2025

# సంపాదకీయం

## ట్రంప్ వృషభ వీరంగాలు

భారత్ ఒకప్పుడు విదేశీ వాణిజ్యానికి సుముఖంగా ఉండేది కాదు. ముఖ్యంగా దిగుమతులను వ్యతిరేకించేది. సహచర అలీనోద్యమ దేశాలతోనైనా, తోటి వర్ధమాన దేశాలతోనైనా అదే వైఖరితో వ్యవహరించేది. వాణిజ్యం, విదేశీ పెట్టుబడుల విషయంలో అన్య దేశాలతో వ్యవహరించడంలో అత్యంత అప్రమత్తంగా ఉండేది. వాణిజ్య భారతావని తలుపులు పూర్తిగా మూసివేశాం. నాలుగు దశాబ్దాల పాటు వాటిని తిరిగి తెరువనే లేదు. పైగా ఎగుమతి దిగుమతులకు భయంకరమైన నిబంధనలు నిర్దేశించాం. అవును, ప్రతి ఎగుమతికీ, ప్రతి దిగుమతికీ లైసెన్స్‌లు, పర్మిట్‌లు తప్పనిసరి. మన దిగుమతులలో అత్యధికం, ఎగుమతులలో కొన్ని ప్రభుత్వ యాజమాన్యంలోని కార్పొరేషన్ల ద్వారా విధిగా జరుగుతుండేవి. 'చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఇంపోర్ట్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్' అనే అధికారి ఒకరు మనకు ఉండేవారు. ఆయన కింద ఒక విస్తృత అధికార గణం ఉండేది. వారు దేశవ్యాప్తంగా ఉండేవారు. ఈ అధికార గణం చేసే ఏకైక పని దిగుమతులు, ఎగుమతులకు లైసెన్స్‌లు జారీ చేయడమే! అదొక లాభసాటి వ్యవహారం. ఎవరూ ఎప్పుడూ ఒక ప్రశ్న అడిగిన పాపానికి పోలేదు: 'మంచిదే, దిగుమతులను నియంత్రించే అధికారి ఒకరు ఉండడాన్ని అర్థం చేసుకుంటున్నాం, అయితే ఎగుమతులను నియంత్రించే అధికారి ఎందుకు ఉన్నారు?'. ప్రశ్న స్పష్టమే. సమాధానమే లేదు. ఈ విధానం ఎగుమతులను పెంపొందించలేదు. ఎగుమతుల ఆధారిత తయారీ పరిశ్రమల రంగాన్ని అభివృద్ధిపరచలేదు. విదేశీ మారకద్రవ్య నిల్వలను సమృద్ధం చేయలేదు. ఇదిలా ఉండగా భారత్‌తో సమస్థాయి ఆర్థిక వ్యవస్థలు ఉన్న దేశాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానమయ్యే బహిరంగ ఆర్థిక వ్యవస్థ (ఓపెన్ ఎకానమీ)ను అభివృద్ధిపరచుకోవడానికి సంకల్పించాయి. స్వేచ్ఛా వాణిజ్యాన్ని అనుమతించి సుసంపన్నమయ్యాయి.అనేక కారణాల వల్ల భారత ఆర్థిక వ్యవస్థ 1990%-%91లో సంక్షోభం అంచుకు చేరింది. ఆర్థిక సంస్కరణలను అమలుపరచడం భారత ప్రభుత్వానికి అనివార్యమయింది. వాణిజ్య, పారిశ్రామిక విధానాలలో మౌలిక మార్పులతో ఆర్థిక క్రమశిక్షణకు అగ్ర ప్రాధాన్యమివ్వడం ద్వారా భారత్ ఆ సంక్షోభం నుంచి గట్టెక్కింది. అభివృద్ధిపథంలోకి ప్రవేశించి వడివడిగా ముందుకు సాగింది. సుంకాలు తగ్గించాం (సగటు సుంకాన్ని 2013లో 12 శాతానికి తీసుకువచ్చాం), సుంకాలేతర అవరోధాలను తొలగించాం. 'సుంకాలు, వాణిజ్య సాధారణ ఒప్పందం' (జనరల్ అగ్రిమెంట్ ఆన్ టారిఫ్స్ అండ్ ట్రేడ్)పై సంతకం చేసి ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ)లో సభ్య దేశంగా చేరాం. వివిధ దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నాం. ఆర్థిక వ్యవస్థ అనేది ఎటువంటి ప్రతిబంధకాలు లేకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానమై ఉండే బహిరంగ ఆర్థిక వ్యవస్థగా ఉండాలనే యథార్థాన్ని భారతీయులు అంగీకరించారని ఆత్మవిశ్వాసంతో చెప్పగలం.దిగ్భ్రాంతికరమైన విషయమేమిటంటే అభివృద్ధి చెందుతున్న దేశాలు బహిరంగ ఆర్థిక వ్యవస్థలుగా మార్పు చెందుతుండగా స్వేచ్ఛా వాణిజ్యానికి ఆద్యులు అయిన అభివృద్ధి చెందిన దేశాలు తమ ఆర్థిక వ్యవస్థల 'సంరక్షణ' విధానాలకు మళ్లాయి. ఈ విషయంలో అమెరికా పథనిర్దేశం చేసింది. అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో ఆ దేశం ఈ విషయంలో మరింత ముందంజ వేసింది. తాత్కాలిక సంక్షోభాన్ని నివారించేందుకు 'సంరక్షణ' చర్యలు చేపట్టడాన్ని అర్థం చేసుకోవచ్చు. అయితే 'సంరక్షణవాదం'ను అధికారిక ఆర్థిక విధానంగా మార్చుకోవడాన్ని ఎలా చూడాలి? భారీ సుంకాలు విధించడమే ట్రంప్ అభిమతం. అందుకు ఆయన ఎవరికీ ఎటువంటి సంజాయిషీ ఇవ్వరు. అపారదర్శక టారిఫేతర చర్యలకు పూర్తిగా అనుకూలుడు. అంతేనా? దిగుమతులను ఆయనెంతగానో నిరుత్సాహపరుస్తున్నారు, పనిగట్టుకుని ప్రతి దేశంతో వాణిజ్య సమతౌల్యతను సాధించేందుకు ఆరాటపడుతున్నారు. అమెరికన్ కంపెనీలు తమ ఫ్యాక్టరీలను అమెరికాలోనే నెలకొల్పుకోవాలి, అమెరికాయేతర దేశాలలో వాటిని నిర్వహించకూడదని ఆంక్షలు విధిస్తున్నారు. తన ఆకాంక్షలను తాను విధించే సుంకాలు నెరవేరుస్తాయని ట్రంప్ విశ్వసిస్తున్నారు.అమెరికన్ కంపెనీలు తమ ఫ్యాక్టరీలను మళ్లీ స్వదేశానికి తీసుకురావాల్సిందేనని ట్రంప్ గట్టిగా వాదిస్తున్నారు. అలా 'దేశభక్తి' చూపని కంపెనీలు అనేక ఆంక్షల నెదుర్కోవలసి ఉంటుందని హెచ్చరిస్తున్నారు. 'ఇది చేయడం కంటే చెప్పడం తేలిక 'అని హార్వర్డ్ బిజినెస్ రివ్యూ వ్యాఖ్యానించింది, లేదు, నిరసించింది. 'ఒక వస్తువును ఉత్పత్తి చేయడంలో అనేక ప్రక్రియలు ఉంటాయని, వాటన్నిటినీ ఒకే కంపెనీ చేయగలగడం సాంకేతికతలు సంక్లిష్టమైపోయిన ప్రస్తుత కాలంలో అసాధ్యమని, అందుకు అవసరమైన నైపుణ్యాలను ఒకే ఒక్క ప్రదేశంలో సమీకరించడం అంతకంటే అసాధ్యమని' ఆ పత్రిక నిష్కర్షగా చెప్పింది. 21వ శతాబ్ది వస్తూత్పత్తి కార్యకలాపాల సంక్లిష్టతలపై ట్రంప్‌కు ప్రాథమిక అవగాహన కూడా లేదని, ఆయన కాలానికి అనుగుణమైన అధునాతన ఆలోచనలు ఉన్న వ్యక్తి కానేకాదని' అర్థశాస్త్ర విజ్ఞుడు ఒకరు విమర్శించారు. తన లక్ష్యాల సాధనకు సుంకాలను ఆయుధాలుగా ట్రంప్ ఉపయోగించుకుంటున్నారు. తనతో ఏకీభవించి తన షరతులకు అంగీకరించిన ఆస్ట్రేలియా, ఇండోనేసియా, జపాన్, దక్షిణ కొరియా ప్రయోజనాలకు అనుకూలంగాను, తనతో విభేదించిన కెనడా, ఫ్రాన్స్, బ్రిటన్, బ్రెజిల్ ప్రయోజనాలకు ప్రతికూలంగాను ఆయన నిర్ణయాలు తీసుకున్నారు. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్నందుకు జరిమానాతో సహా భారత్‌పై 50 శాతం సుంకాలు విధించారు. ట్రంప్ సుంకాలపై ఆవశ్యక చర్యలు చేపడతామని న్యూఢిల్లీ ప్రతిస్పందించింది.భారత్ లోబడదు, మోకరిల్లదు అనేది స్పష్టం. ధిక్కరించాల్సిన అవసరం కూడా భారత్‌కు లేదు చర్చల ప్రక్రియ ఎంత సుదీర్ఘమూ, బాధాకరమైనా సుంకాలపై సంప్రతింపులకు మనం మన సుముఖతను స్పష్టంగా ప్రకటించాలి. ట్రంప్ తన సుంకాల విధానంపై పునరాలోచన చేసేలా ఆర్థిక సూత్రాలు ఆయనను బలవంతం చేస్తాయి, సందేహం లేదు. అమెరికా ప్రజలు నిత్యం వినియోగించుకునే వందలాది వస్తువులు, సేవలపై అధిక సుంకాలతో ధరలు పెరుగుతాయి. ద్రవ్యోల్బణం పెచ్చరిల్లుతుంది. అమెరికన్ కంపెనీలు తమ ఫ్యాక్టరీలను స్వదేశానికి తీసుకురావడంలో తాత్సారం చేస్తాయి. అమెరికాలో ఉద్యోగాలు పెరగవు. అనివార్యంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు మందగిస్తుంది. 2026లో కాంగ్రెస్ మధ్యంతర ఎన్నికలు ట్రంప్ దురహంకారానికి మంగళం పాడే అవకాశం ఎంతైనా ఉన్నది.ఏ దేశమైనా మరొక దేశానికి లోబడినా, మోకరిల్లినా, అనుగ్రహానికి ప్రాకులాడినా ఆ దేశం అనివార్యంగా మట్టికరుస్తుంది, సందేహం లేదు. విదేశీ సంబంధాలలో మొదటి పాఠమిది. డోనాల్డ్ ట్రంప్‌తో దోస్తీ చేయడంలో నరేంద్ర మోదీ ఈ కఠోర రాజనీతిని మరచిపోయారు. అదృష్టవశాత్తు ట్రంప్ తెంపరితనాన్ని మోదీ ప్రతిఘటిస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఇది నాకూ, ప్రతి భారతీయునికీ చాలా సంతోషకరమైన పరిణామం. భారత్ కొండలా నిలబడుతుంది, తన ప్రయోజనాలను కాపాడుకుంటుందని వాషింగ్టన్‌కు ఎటువంటి శషభిషలకు తావు లేకుండా న్యూఢిల్లీ స్పష్టం చేయాలి. భారత్ అన్నిటా న్యాయబద్ధంగా ఉంటుంది, న్యాయమైన వాణిజ్యాన్నే చేస్తుంది. పరస్పర లాభదాయకమైన వాణిజ్యానికై సంప్రదింపులు జరిపేందుకు, ఒప్పందాలు కుదుర్చుకునేందుకు సంసిద్ధంగా ఉన్నామని అమెరికాకు తెలియజేయాలి. ఎన్ని కష్టనష్టాలు ఎదుర్కోవలసివచ్చినా భారత్ సదా సదరు బాటలోనే సుస్థిరంగా ముందుకు సాగుతుంది. ఇది ప్రతి భారతీయుని మాట, ప్రధాని మోదీ అనుసరించే బాట.

## ఆపరేషన్ సిందూర్ విజయం వెనుక దేశీయ సాంకేతికత

**మొదటిపేజీ తరువాయి –** ఉగ్రవాదుల తండాలను నేలమట్టం చేయడానికి అవసరమైన సత్తా, ఉగ్రవాదులను కాపాడుతున్న పాకిస్థాన్‌ను కొద్ది గంటల్లోనే మోకాళ్లపై కూర్చోబెట్టడానికి అవసరమైన శక్తిసామర్థ్యాల తలూకా.. నవ భారత్ శక్తిరూపాన్ని యావత్ ప్రపంచం చూసింది. ఆపరేషన్ సిందూర్ విజయవంతం వెనుక పెద్దఎత్తున మన సాంకేతిక పరిజ్ఞానం, రక్షణ రంగంలో మేక్ ఇన్ ఇండియా శక్తిసామర్థ్యాలు ఉన్నాయి."

**'ప్రపంచంతో భారత్ పోటీ'**

ప్రస్తుతం భారత్ ప్రపంచంతో పోటీ పడుతోందని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. అలాగే నాయకత్వం వహించే స్థితిలో ఉందన్నారు. "మన నగరాలు స్మార్ట్?గా, వేగంగా, సమర్థవంతంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. ఆధునిక మౌలిక సదుపాయాలను పూర్తి చేయడానికి మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది. 21వ శతాబ్దంలో పట్టణ ప్రణాళిక, మౌలిక సదుపాయాలు చాలా అవసరం. బెంగళూరు వంటి నగరాలను భవిష్యత్తు కోసం సిద్ధంగా ఉంచాలి. బెంగళూరుకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉంది. బెంగళూరు ఎల్లప్పుడూ నగర స్థాపకుడు కెంపే గౌడ వారసత్వాన్ని నిలబెట్టుకుంది. ఆయన కలలను నిజం చేస్తోంది. బెంగళూరును న్యూ ఇండియా ఎదుగుదలకు చిహ్నంగా మనం చూస్తున్నాం. దీని ఆత్మ ఆధ్యాత్మిక, సాంకేతిక జ్ఞానాన్ని కలిగి ఉంది" అని మోదీ స్పష్టం చేశారు.

**ఎల్లో లైన్‌ను ప్రారంభించిన మోదీ**

బెంగళూరు మెట్రో రైలు ఎల్లో లైన్‌ను ప్రధాని మోదీ ఆదివారం ప్రారంభించారు. నగరంలోని ఐటీహబ్‌ను అనుసంధానించే అనేక కారిడార్లలో ట్రాఫిక్ రద్దీని తగ్గించే లక్ష్యంతో దీన్ని తీసుకొచ్చారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ ప్రధాని ఆర్వీ రోడ్డు నుంచి ఎలక్ట్రానిక్ సిటీ మెట్రో స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించారు. ప్రయాణ సమయంలో విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, శోభా కర్లాందజే, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కెఎస్ఆర్ బెంగళూరు రైల్వే స్టేషన్ నుంచి ఆర్వీ స్టేషన్ వైపు ప్రధాని కాన్వాయ్ వెళ్తుండగా రోడ్డుకు ఇరువైపులా పెద్ద సంఖ్యలో గుమిగూడిన ప్రజలు 'మోదీ, మోదీ' అని నినాదాలు చేశారు. మోదీ కాన్వాయ్‌పై పూల వర్షం కురిపించారు.బెంగళూరు మెట్రో ఫేజ్-2 ప్రాజెక్ట్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారని అధికారులు తెలిపారు. ఆర్వీ రోడ్డు నుంచి బొమ్మసంద్ర వరకు 19 కి.మీలకు పైగా ఉన్న ఈ మార్గంలో దాదాపు 16 స్టేషన్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు వ్యయం దాదాపు రూ.7,160 కోట్లని స్పష్టం చేశారు. ఎల్లో లైన్ ప్రారంభంతో బెంగళూరులో ఆపరేషనల్ మెట్రో రైలు నెట్ వర్క్ 96 కి.మీలకు పైగా పెరుగుతుందన్నారు. "కొత్త ప్రాజెక్ట్ వల్ల హొసూర్ రోడ్, సిల్క్ బోర్డ్ జంక్షన్, ఎలక్ట్రానిక్స్ సిటీ జంక్షన్ వంటి అనేక రద్దీగా ఉండే కారిడార్లలో ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తుంది. ఎల్లో లైన్ కోసం 3 రైలు సెట్లు వచ్చాయి. నాలుగోది ఈ నెలలో వస్తుంది" అని అధికారులు స్పష్టం చేశారు.

## ఏపీలో ఎటూ తేలని ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ ఆందోళనలో విద్యార్థులు

**మొదటిపేజీ తరువాయి –**

తేల్చుకోలేకపోతున్నారు.ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపును వాయిదా వేసిన సాంకేతిక విద్యాశాఖ 'హైకోర్టు ఆదేశాలతో కేటాయింపులు ఆలస్యమవుతాయి. ధర్మాసనం నిర్దేశించినట్లు కచ్చితమైన తేదీని తెలియజేస్తాం' అని వెబ్‌సైట్‌లో సమాచారాన్ని ఉంచింది. ఇక ఈ కేసు ఎప్పటికి తేలుతుందో, సీట్లు ఎప్పటికి కేటాయిస్తారో స్పష్టత లేదు. మరోవైపు మొదటి విడతలో సీట్లు పొందిన అభ్యర్థులకు ఈ నెల 4 నుంచి తరగతులు ప్రారంభించాలని ఉన్నత విద్యాశాఖ ఆదేశాలిచ్చింది. దీంతో ప్రైవేట్, డీమ్డ్, ఇంజినీరింగ్ కళాశాలల్లో చేరిన వారికి తరగతులు కొనసాగుతున్నాయి. దీంతో రెండోవిడతపై ఆశలు పెట్టుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు.చేరిన తర్వాత మార్పు : ఆంధ్రప్రదేశ్ పునర్విభజన జరిగి పది సంవత్సరాలు పూర్తవడంతో రాష్ట్రప్రభుత్వం స్థానిక, స్థానికేతర రిజర్వేషన్‌కు మే నెల 12న ఉత్తర్వులు జారీచేసింది. దీని ప్రకారం బీటెక్ కంటే ముందు నాలుగేళ్లలో ఒక్క సంవత్సరం బయట రాష్ట్రాల్లో చదివినా వారు స్థానికేతరులే అవుతారు. తల్లిదండ్రులు పదేళ్లు సొంత రాష్ట్రంలో ఉన్నట్లు సర్టిఫికెట్లు సైతం సమర్పించాలి. ఏపీలో పదోతరగతి వరకు చదివి, ఇంటర్మీడియట్ తెలంగాణలో చదివినా స్థానికేతరులుగా పరిగణిస్తారు. ఈ జీఓ కంటే ముందే 2023-2024లోనే చాలామంది తెలంగాణలో ఇంటర్మీడియట్‌కు ప్రవేశాలు పొందారు. ఆ తర్వాత వచ్చిన జీఓతో తమ పరిస్థితి మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమను స్థానికేతరులుగా పరిగణించడంపై ముగ్గురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్లను ఏపీలో స్థానిక అభ్యర్థులుగా పరిగణించి, వారి దరఖాస్తులు స్వీకరించాలని హైకోర్టు ఆదేశాలిచ్చింది. దీంతో వారు సాంకేతిక విద్యాశాఖను సంప్రదించారు. ఇలా ఆ ముగ్గురికే సీట్లు కేటాయిస్తే ఇబ్బందులుంటాయని సాంకేతిక విద్యాశాఖ సీట్ల కేటాయింపును తాత్కాలికంగా నిలిపివేసి, హైకోర్టును ఆశ్రయించింది.

మరోవైపు ఇంజినీరింగ్‌లో ప్రవేశాలకు నిర్వహించిన ఈఏపీసెట్‌లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు కన్వీనర్ కోటాలో చేరేందుకు ఆసక్తి కనబరచడం లేదు. ఐఐటీ, నీట్, ఇతర రాష్ట్రాల్లోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో చేరేందుకు తరలిపోతున్నారు. ఈఏపీసెట్‌లో 1 నుంచి 200 లోపు ర్యాంకులు సాధించిన వారిలో కేవలం ఇద్దరు మాత్రమే కౌన్సెలింగ్‌లో పాల్గొన్నారు. 500 లోపు ర్యాంకులు వచ్చిన వారిలో 12 మంది విద్యార్థులు ఆంధ్రప్రదేశ్?లో ఇంజినీరింగ్ విద్య చదివేందుకు మొగ్గుచూపారు. మెరికల్లాంటి, మంచి ర్యాంకులు సాధించిన పిల్లలు ఐఐటీ, నిట్, బిట్స్‌లాంటి ప్రముఖ విద్యా సంస్థల్లో చేరేందుకు వెళ్లిపోతున్నారు. 1000 లోపు ర్యాంకులను సాధించిన వారిలో 80 మందే ఇందులో ప్రవేశాలను పొందారు. దాదాపు 10,000 లోపు ర్యాంకులు వచ్చిన వారిలో 5806 (58 శాతం)మంది ఈఏపీసెట్ కౌన్సెలింగ్‌లో పాల్గొన్నారు. ఈఏపీసెట్ కన్వీనర్ కోటా సీట్ల కేటాయింపును పరిశీలిస్తే 50,000ల నుంచి లక్ష మధ్య ర్యాంకులు వచ్చిన విద్యార్థులే ఎక్కువ మంది ప్రవేశాలను పొందారు.

## 'ఓటు చోరీ'కి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రచారం

**మొదటిపేజీ తరువాయి –** అని ఉన్నదాన్ని డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఈ పోర్టల్ లింక్ లో భారతీయ జనతా పార్టీ, ఎన్నికల సంఘం కుమ్మక్కై ఎన్నికల్లో భారీ నేరపూరిత మోసాలకు పాల్పడ్డాయని రాహుల్ గాంధీ చేసిన ఆరోపణల వీడియో ఉంది. అలాగే 2024 లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి, కర్ణాటకలోని ఒక నియోజకవర్గం డేటాను రాహుల్ విశ్లేషించారు. ఇది రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేసిన నేరంగా అభివర్ణించారు. ఓటు భారత ప్రజాస్వామ్యానికి పునాది అని, కానీ ఈసీ సహాయంతో బీజేపీ ఓటుపై దాడి చేస్తుందని రాహుల్ ఆరోపించిన వ్యాఖ్యలు పోర్టల్ లో ఉన్నాయి."బెంగళూరు సెంట్రల్ లోని ఒకే ఒక అసెంబ్లీ సెగ్మెంట్ లో ఆ లోక్ సభ స్థానాన్ని బీజేపీ గెలవడానికి సహాయపడిన లక్షకు పైగా నకిలీ ఓటర్లను మేము గుర్తించాం. 70-100 సీట్లలో ఇలా జరిగిందని ఊహించుకోండి. ఇది స్వేచ్ఛా ఎన్నికలను నాశనం చేస్తుంది. మహారాష్ట్రతో సహా కాంగ్రెస్, ఇండియా కూటమి ఇలాంటి హెచ్చరికలు గతంలోనే చేసింది. ఇప్పుడు మా దగ్గర రుజువు ఉంది. ఈ ఓటు చోరీ గురించి పోరాడటానికి మాకు శక్తి ఉంది. భారత ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి మాతో చేరండి" అని పోర్టల్ లో సందేశం ఉంది. ఓటు చోరీకి వ్యతిరేకంగా తమతో కలిసిరావాలని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ అందులో మేసేజ్ ఉంది.

**సర్టిఫికెట్ జారీ**

ఒక వ్యక్తి పోర్టల్ లో నమోదు చేసుకున్న తర్వాత, అతని పేరు మీద ఒక సర్టిఫికెట్ జారీ అవుతుంది. అది అతడు ఓటు చోరీని వ్యతిరేకిస్తున్నట్లు సూచిస్తుంది. 'రాహుల్ గాంధీ ఈసీ నుంచి డిజిటల్ ఓటరు జాబితాల డిమాండ్ ను నేను సమర్థిస్తున్నాను' అని సర్టిఫికెట్ లో ఉంటుంది. అలాగే ప్రజలు ఒక నంబర్ కు కాల్ చేసి, ఎస్ఎంఎస్ లోని లింక్ ను ఫిల్ చేసి ఈ పోర్టల్ లో నమోదు చేసుకోవచ్చు. ఈ సర్టిఫికెట్ లో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, కోశాధికారి అజయ్ మాకెన్ సంతకాలు ఉంటాయి. ఇప్పటికే చాలా మంది కాంగ్రెస్ నాయకులు, మద్దతుదారులు ఈ పోర్టల్ లో నమోదు చేసుకున్నారు. ఈ క్రమంలో సర్టిఫికెట్ లను సోషల్ మీడియాలో పంచుకున్నారు.

**డిక్లరేషన్ కోరిన ఈసీ**

ఓట్ల చోరీపై ఓవైపు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలో ఈసీ మరోసారి డిక్లరేషన్ సమర్పించాలని ఆయనను కోరింది. నిబంధనల ప్రకారం తన వ్యాఖ్యలు వాస్తవమని పేర్కొంటూ రాహుల్ సంతకం చేసి డిక్లరేషన్ సమర్పించాలని పేర్కొంది. లేదా తాను చేసిన తప్పుడు ఆరోపణలకు క్షమాపణైనా చెప్పాలని వెల్లడించింది.గతేడాది జరిగిన లోక్ సభ, శాసనసభ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని రాహుల్ ఆరోపించిన తర్వాత కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాకు చెందిన ప్రధాన ఎన్నికల కమిషనర్లు ఓటర్ల జాబితాల నుంచి తీసివేసిన లేదా మోసపూరితంగా చేర్చిన పేర్ల వివరాలతో పాటు సంతకం చేసిన ఓ డిక్లరేషన్ ను సమర్పించాలని కాంగ్రెస్ నేతను కోరారు. ఎంపీ రాజ్యాంగాన్ని కాపాడతానని తానిప్పటికే ప్రమాణం చేశాను కాబట్టి ఎలాంటి డిక్లరేషన్ సమర్పించనని రాహుల్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మరోసారి ఈసీ రాహుల్‌ను డిక్లరేషన్ కోరడం సర్వత్రా ఆసక్తి నెలకొంది.

**విపక్ష నేతలకు ఖర్గే విందు**

రాహుల్ గాంధీ 'ఓటు చోరీ' ఆరోపణలు, బిహార్ లోని ఎస్ఐఆర్ పై వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో ఇండియా కూటమి నాయకులకు సోమవారం కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే విందు ఇవ్వనున్నారు. ఇండియా కూటమి నాయకులు ఆగస్టు 11న పార్లమెంటు నుంచి ఈసీ ప్రధాన కార్యాలయం వరకు కవాతు చేయనున్నారు. కాగా, వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి పార్లమెంట్ ఉభయసభల్లో విపక్షాలు ఎస్ఐఆర్ పై నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. ఎస్ఐఆర్ పై చర్చకు విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.ఈ నేపథ్యంలో పార్లమెంట్ ఉభయసభలు పలుమార్లు వాయిదా పడ్డాయి.ఇటీవలే (ఆగస్టు 8న) కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విపక్ష నేతలకు విందు ఇచ్చారు. ఈ క్రమంలో బిహార్ లో ఎస్ఐఆర్ గురించి తమ వ్యూహాన్ని ఇండియా కూటమి నాయకులు చర్చించారు. ఈ సమావేశంలో రాహుల్ 'ఓటు చోరీ' అనే అంశంపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, జమ్ముకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా సహా దాదాపు 24 పార్టీల నాయకులు హాజరయ్యారు.

## హైదరాబాదులో నీటి ముంపు ప్రాంతాల్లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి –** గంగుబాయి బస్తీ, బుద్ధ నగర్‌తో పాటు పలు లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. భారీ వర్షాల వల్ల రోడ్లపైకి చేరిన మురుగునీటిని, డ్రైనేజీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బస్తీవాసులు తమ సమస్యలను రేవంత్ రెడ్డికి విన్నవించుకున్నారు. వరద వల్ల రాత్రంతా మెలకువతోనే ఉన్నామని ఆయనకు వివరించారు. బుద్ధనగర్?లో డ్రైనేజీ వ్యవస్థను రేవంత్ రెడ్డి పరిశీలించారు. వాటిని పరిష్కారిస్తామని ప్రజలకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముంపు ప్రాంతాలను హైడ్రా కమిషనర్? రంగనాథ్?తో కలిసి సీఎం పరిశీలించారు. అనంతరం సమస్యలపై క్షేత్రస్థాయి అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. వరదనీరు నిలవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.పర్యటన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని హైదరాబాద్ కమిషనర్‌ను, సిబ్బందిని ఆదేశించారు. నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే తొలగించేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అదే సమయంలో, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని, ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు, తెరిచి ఉన్న మ్యాన్‌హోల్స్‌కు దూరంగా ఉండాలని హెచ్చరించారు.

**అవసరమయితే తప్ప బయటకు రావొద్దు :**

మరోవైపు భారీ వర్షాలు ఉన్నాయనే సమాచారం నేపథ్యంలో హైడ్రా సిబ్బందిని అప్రమత్తం చేసినట్లుగా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. వరద సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆయన అధికారులకు సూచించారు. వరద నీరు నిలిచే ప్రాంతాల్లో వెంటనే తొలగింపు చర్యలు చేపట్టాలని రంగనాథ్ ఆదేశించారు. మ్యాన్‌హోల్స్, విద్యుత్ స్తంభాలకు ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకి రావొద్దని ఆయన సూచించారు.

## బెంగళూరులో సిద్ధరామయ్య, డీకే శివకుమార్ లతో కలిసి ప్రధాని మోదీ మెట్రో రైడ్

**మొదటిపేజీ తరువాయి –** నవ్వుతూ మాట్లాడటం విశేషం. బెంగళూరులో జరిగిన మెట్రో ప్రారంభోత్సవ వేడుక ఈ అరుదైన సన్నివేశానికి వేదికైంది.ఆదివారం నాడు బెంగళూరులో ఎల్లో లైన్ మెట్రో సేవల ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్వీ రోడ్ మెట్రో స్టేషన్‌లో ప్రధానికి స్వాగతం పలికిన సీఎం సిద్ధరామయ్య.. పుష్పగుచ్ఛం అందిస్తూ ఆయన చేతిని పట్టుకుని ఆప్యాయంగా పలకరించారు. ఇక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అయితే, ప్రాజెక్టు వివరాలను ప్రధానికి ఎంతో ఉత్సాహంగా వివరించారు. కార్యక్రమం పూర్తయ్యాక ముగ్గురు నేతలు కలిసి కొత్త మెట్రో రైలులో ప్రయాణించారు.ఆర్వీ రోడ్ స్టేషన్ నుంచి బొమ్మనహళ్లి వరకు సాగిన 19.15 కిలోమీటర్ల ఈ ప్రయాణంలో ప్రధాని మోదీకి ఇరువైపులా సిద్ధరామయ్య, శివకుమార్‌లు కూర్చున్నారు. ప్రయాణమంతా ముగ్గురూ ఎంతో సరదాగా ముచ్చటించుకున్నారు. డీకే శివకుమార్ మెట్రో రైలు నుంచి బయటకు చూపిస్తూ ప్రధానికి పలు విషయాలు వివరిస్తున్న దృశ్యాలు కనిపించాయి. నేతల మధ్య నవ్వులు విరిశాయి. రాజకీయ వైరాన్ని పక్కనపెట్టి వారు ఇలా కలిసిపోయి ముచ్చటించుకోవడం చూసి అందరూ



ఆశ్చర్యపోయారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి.ఈ కార్యక్రమానికి ముందు ప్రధాని మోదీ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి టికెట్ కొనుగోలు చేశారు. అనంతరం ఎల్లో లైన్ మెట్రో సేవలకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ మార్గం బెంగళూరు సెంట్రల్ డిస్ట్రిక్ట్‌ను టెక్ హబ్ అయిన ఎలక్ట్రానిక్స్ సిటీతో కలుపుతుంది. ప్రధానితో పాటు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 16 మంది విద్యార్థినులు, 8 మంది చిన్నారులు, 8 మంది మెట్రో కార్మికులకు ఈ రైలులో ప్రయాణించే అవకాశం దక్కింది. ప్రయాణంలో వారితో కూడా ప్రధాని ముచ్చటించారు.

## డోలీ రహిత ఏజెన్సీనే ప్రభుత్వ లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి –** రోడ్ల నిర్మాణంపై నిరంతర పర్యవేక్షణ చేయాలని, రెండు వారాలకు ఒకసారి శాఖా పరంగా సమీక్షించి పురోగతిపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం పీఎం జన్ మన్ పథకం ద్వారా రూ.555.6 కోట్లు నిధులు కేటాయించి సహకారం అందించిందని, జాతీయ ఉపాధి హామీ పథకం నిధులను వినియోగించుకొంటున్నామని, ఇన్ని అవకాశాలు ఉన్నందున అడవి తల్లి బాట పనుల విషయంలో అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అధికారులకు సూచించారు. సవాళ్ళు, అవరోధాలు ఎదురైతే ప్రణాళికాబద్ధంగా అధిగమించాలని అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు.

## బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



**మొదటిపేజీ తరువాయి –** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీలో చేరారు. ఆదివారం నాడు హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు బాలరాజుకు కాషాయ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. గువ్వలతో పాటు ఆయన అనుచరులు, నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు కూడా బీజేపీ సభ్యత్వం స్వీకరించారు.కొన్ని రోజుల క్రితం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినప్పటి నుంచి గువ్వల బాలరాజు ఏ పార్టీలో చేరతారనే దానిపై తీవ్రమైన చర్చ నడిచింది. గతంలో తనపై దాడి జరిగినప్పుడు పార్టీ నాయకత్వం అండగా నిలవలేదని, తనకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆయన బీఆర్ఎస్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ఆయన పార్టీని వీడగా, తాజాగా బీజేపీలో చేరడంతో ఊహాగానాలకు తెరపడింది.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, దేశవ్యాప్తంగా బీజేపీకి పెరుగుతున్న ఆదరణ చూసి గువ్వల బాలరాజు పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. తెలంగాణలో పార్టీ బలోపేతానికి ఆయన సేవలను పూర్తిగా వినియోగించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ లక్ష్మణ్, ఎమ్మెల్సీ అంజిరెడ్డితో పాటు ఇతర సీనియర్ నాయకులు పాల్గొని గువ్వల బాలరాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

## జనసేన కేంద్ర కార్యాలయంలో ల్యాండ్ అయిన తెలంగాణ మంత్రులు

**మొదటిపేజీ తరువాయి –** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య స్నేహపూర్వక వాతావరణానికి అద్దం పట్టే ఆసక్తికర పరిణామం ఆదివారం మంగళగిరిలో చోటుచేసుకుంది. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రత్యేక హెలికాప్టర్‌లో మంగళగిరి వచ్చారు. వారు



ప్రయాణిస్తున్న హెలికాప్టర్ నేరుగా జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో ల్యాండ్ అయింది.ఆదివారం ఉదయం జరిగిన ఈ పర్యటనలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి ఉన్నారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తరఫున శాసనమండలిలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పి. హరిప్రసాద్, ఇతర జనసేన నాయకులు తెలంగాణ మంత్రులకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం వారంతా మంగళగిరిలో ఏర్పాటు చేసిన ప్రైవేటు కార్యక్రమానికి హాజరయ్యారు.కార్యక్రమం ముగిసిన తర్వాత తెలంగాణ మంత్రులు తిరుగు ప్రయాణమయ్యేందుకు తిరిగి జనసేన కార్యాలయ ప్రాంగణానికి చేరుకున్నారు. తిరుగు ప్రయాణంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా వారితో కలిశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా పంపిన, తెలుగు సంస్కృతికి ప్రతీకలైన కొండపల్లి బొమ్మల జ్ఞాపికలను తెలంగాణ మంత్రులకు బహూకరించి జనసేన నాయకులు వీడ్కోలు పలికారు.

## చిన్న పట్టణాలకూ ఐటీ... కేసీఆర్ విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలన్న కేటీఆర్

**మొదటిపేజీ తరువాయి –** చిన్న పట్టణాలకు ఐటీ రంగాన్ని విస్తరించే విషయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన కృషిని కొనసాగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ ఆకాంక్షించారు.ఆదివారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా కేటీఆర్ స్పందిస్తూ, "కేసీఆర్ ప్రభుత్వ హయాంలో టైర్-2 నగరాలకు ఐటీని తీసుకెళ్లడం మా ప్రాధాన్యతగా ఉండేది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడానికి కృషి చేస్తుందని ఆశిస్తున్నాను" అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ హయాంలో నల్గొండ, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, సిద్దిపేటతో పాటు ఆదిలాబాద్‌లోనూ ఐటీ హబ్‌లను ప్రారంభించామని ఆయన గుర్తుచేశారు. చిన్న, మధ్య తరహా ఐటీ కంపెనీలకు ప్లగ్-అండ్-ప్లే సౌకర్యాలు కల్పించడం, స్టార్టప్ వాతావరణాన్ని ప్రోత్సహించడం, టాస్క్ కేంద్రాల ద్వారా నైపుణ్యాభివృద్ధి అందించడం తమ లక్ష్యమని వివరించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదిలాబాద్ ఐటీ టవర్‌ను రూ. 40 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేసింది. నిర్మాణ వ్యయం రూ. 58 కోట్లకు పెరిగినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిధులను విడుదల చేసి పనులను కొనసాగిస్తోంది. ఈ టవర్ పూర్తయితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని భావిస్తున్నారు. సుమారు 68,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఈ జీ+4 భవనంలో 635 మంది ఉద్యోగులు పనిచేసేందుకు వీలుంటుంది. మూడు షిఫ్టుల్లో కలిపి దాదాపు 1,900 మందికి ఉపాధి లభించనుంది.టైర్-2 నగరాల్లోని ఐటీ టవర్లలో పూర్తిస్థాయిలో కంపెనీలు కార్యకలాపాలు ప్రారంభించేలా చూసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. కంపెనీలను ఆకర్షించేందుకు మెరుగైన రోడ్లు, 24 గంటల విద్యుత్, ఫైబర్ కనెక్టివిటీ వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఐటీ అభివృద్ధిని కేవలం హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా, రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేయడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## రైతు బీమా నమోదు చేసుకోండి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్:ఆగస్టు 10:తెలంగాణ సేన న్యూస్** :2025-26 సంవత్సరానికి అర్హులైన కొత్త రైతులు రైతు బీమా పథకంలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల మునుపటి డేటాను ఈ నెల 12లోపు అధికారులు పునరుద్ధరిస్తారని, కొత్త నమోదు గడువు 13తో ముగుస్తుందని తెలిపారు. ఇట్టి విషయాన్ని రైతులు గమనించి, గడువులోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## అర్ధరాత్రి పశువుల దొంగతనం



**ముధోల్,10ఆగస్టు(తెలంగాణ సేన న్యూస్)** : శనివారం అర్ధరాత్రి పశువుల ను గుర్తు తెలియని దొంగలు దొంగతనానికి యత్నించడంతో రైతులు ఆందోళనకు గుర య్యారు. వివరాల్లోకి వెళ్లితే మండల కేంద్రానికి చెందిన బాబు పటేల్ అనే రైతు తన రెండు ఎద్దు లను సాయిమా ధవ్ నగర్ లో గల పశువుల కొట్టంలో కట్టివేసి వెళ్లాడు. దొం గలు రెండు ఎద్దులను చోరీకి ప్రయత్నించగా ఎద్దులు వారిపై దాడి చేయడంతో దొంగలు ప రారయ్యారు. ఎద్దులు హను మాన్ ఆలయం వెళ్లగా ఆల యంలో భజన చేస్తున్న కంట పడ్డాయి. దొంగతనానికి ఎద్దు లు గురైన విషయాన్ని స్థాని కులకు తెలిసింది వెంటనే పో లీసులకు సమాచారం అందజే శారు. దీంతో కేసు నమోదు చే సుకుని దర్యాప్తు చేస్తున్నామ ని తెలిపారు. ముధోల్ లో పశు వుల దొంగల నివారణకు పోలీ సులు గస్తీ ని రాత్రుల్లో ముమ్మ రంగా పెట్రో లింగ్ నిర్వహిం చాలని రైతులు కోరారు.

## ఘనంగా పుంజాల శివశంకర్ 96వ జయంతి



**ముధోల్:ఆగస్టు 10:తెలంగాణ సేన న్యూస్.:** ముధోల్: మండల కేంద్రమైన ముధోల్లోని గాంధీ చౌక్ లో భారత సామాజిక న్యాయ శిఖరం బీసీ రిజర్వేషన్ ప్రదాత పుంజాల శివశంకర్ 96వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు రోళ్ల రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, బీసీ సంఘం అధ్యక్షులు వరగంటి విఠల్, పల్లె నగేష్, మాజీ సర్పంచ్ అనిల్, రాజేశ్వర్, తాటేవర్ రమేష్, కోరి పోతన్న, గడ్డం సుభాష్, లవన్ భాస్కర్, శ్రీనివాస్ గౌడ్, యాదవ్, సాయిలు, పోతన్న, లక్ష్మన్, గంగాధర్, రాకేష్, రాజు, నర్సయ్య, ప్రసాద్,యువకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణం కోసం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి వినతి పత్రం అందజేత



**తెలంగాణసేన :** అంతర్గత రోడ్లు త్వరలో పూర్తి చేస్తామని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో 9, వ వార్డ్,10 వ వార్డ్ లో పర్యటించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఈ సందర్భంగా ఆ వార్డుల ప్రజలు పటేల్ బజార్ నుండి రామాలయం వెళ్లే దారిలో సీసీ రోడ్డు నిర్మాణం చేయాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం పైపై మెరుగులతో ప్రధాన రోడ్డు మీద దృష్టి పెట్టీ కాంట్రాక్టుల కోసం బహుళ అంతస్తులు నిర్మించారని, అంతర్గత రోడ్లను విస్మరించారని అన్నారు ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ హయాంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రూపురేఖలను మారుస్తామని అంతర్గత రోడ్లు నిర్మించి ఏ సమస్య ఉన్న వెంటనే పరిష్కారం చేయడానికి కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మారెళ్ళ శివకుమార్, రాములు, రమేష్, నాగేష్ గౌడ్, శ్రీనివాస్, కిషన్, మల్లారెడ్డి, మనోహర్, ముత్యం రాజు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ ఆధ్వర్యంలో శతాబ్ది ఉత్సవాలు



**బైంసా:ఆగష్టు 10:తెలంగాణ సేన న్యూస్.:** రాష్ట్రీయ స్వయంసేవ ప్రారంభమై 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంలో స్వయం సేవకులు ఇంటింటికి వెళ్లి ఆర్.ఎస్.ఎస్ యొక్క విశిష్టతను తెలియజేయడం జరుగుతుంది ఇందులో భాగంగా కాలనీ ఏపీ నగర్ శాస్త్రి నగర్ స్వయం సేవకులు అందరూ ఉత్సాహంగా పాల్గొని ఇంటింటికి వెళ్లి రక్షాబంధన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది దీనికి ప్రధాన వక్తగా నిమ్మల సాయి గారు మరియు స్వయం సేవకులు పాల్గొన్నారు .

## మాటలకు పరిమితమైన ప్రస్తుత మంత్రి రేగోడ్ మండల్ ని సంగారెడ్డిలో కల్పడం ఎప్పుడు..?



**తెలంగాణ సేన న్యూస్ /మెదక్ జిల్లా** రేగోడ్ మండల్ ఆందోల్ నియోజకవర్గం విద్యార్థులకు,నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని యువజన నాయకుడు అలిగే భాస్కర మాట్లాడుతూ .ఎన్నికల హామీలోభాగంగా మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో కలిపే బాధ్యత తనదేనని ప్రస్తుత మంత్రి దామోదర్ రాజనర్సింహ మాటివ్వడం జరిగింది. మాటలకు పరిమితమైన మంత్రి ఇప్పటికైనా రేగోడు మండల్ ని సంగారెడ్డి లో కలపాలని విద్యార్థుల బంగారు భవిష్యత్ పాడవుతుంది పెద్ద మనసు చేసుకొని త్వరగా రేగోడ్ మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో కలపాల్సిందిగా ఆరోగ్యం శాఖ మంత్రి దామోదర్ నరసింహనిని కోరుకుంటున్నాం. విద్యార్థులు, నిరుద్యోగులు ఎంతో మనోవేదనతో ఉన్నారు.

## మృతి చెందిన చేనేత కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం..



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి ఆగస్టు 10** :బీహుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి గ్రామానికి చెందిన మండల సుదర్శన్ హుజురాబాద్ చేనేత సహకార సంఘంలో నేత కార్మికుడిగా పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా హుజురాబాద్ చేనేత సహకార సంఘం పర్సనల్ ఇంచార్జ్ ఎలిగేటి ఉపేందర్, మేనేజర్ నక్క వైకుంఠం, అసిస్టెంట్ మేనేజర్ మంచికట్ల కోటిలింగం అంత్యక్రియల నిమిత్తం మృతుని భార్య మండల లలితకు రూ. 8, 000 ఆర్థిక సాయం అందజేశారు. మండల సుదర్శన్ చాలా ఏళ్లుగా చేనేత సంఘంలో నేత కార్మికుడిగా పని చేసి వెలకట్టలేనన్ని సేవలందించారని గుర్తు చేశారు. మరణించిన నేత కార్మికుని కుటుంబ సంక్షేమానికై ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేతన్న బీమా పథకం నుండి ఆర్థిక సహాయం అందించడానికి చేనేత సంఘం తరపున తమవంతుగా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు.

## వెంకటేశ్వర హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి (డియంఆర్)





**నర్సంపేట తెలంగాణ సేన :** నర్సంపేట పట్టణంలోని రిజిస్ట్రేషన్ ఆఫీస్ వీధి,నెక్కొండ రోడ్డు,లో వెంకటేశ్వర(మల్టీస్పె షాలిటీ) హాస్పటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైన చాత శాంత బాయికు భరోసా కల్పించిన మోహన్ రావు ప్రజా ట్రస్ట్



**కుబీర్:ఆగష్టు 10:తెలంగాణ సేన న్యూస్. :** చాత గ్రామంలో షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైన శాంతాబాయి ని కలిసి ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్ గారు భరోసా కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మోహన్రావు పటేల్ గారు మాట్లాడుతూ ఓ ప్రభుత్వ ఉద్యోగి ద్వారా ఈ విషయాన్ని తెలుసుకొని షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన శాంతాబాయిని పమర్శించడానికి రావడం జరిగింది నేను నా వంతు మోహన్ రావు పటేల్ ప్రజా ట్రస్ట్ తరపున వారం రోజుల్లో నూతన రంగుల రేకులతో ఇల్లు నిర్మిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఆమెకు కావలసిన నిత్యవసర సరుకులను అందివ్వడం జరిగింది. అదేవిధంగా కొంత నగదును తాత్కాలిక ఖర్చులకోసం ఇవ్వడం జరిగింది. ముధోల్ నియోజకవర్గం లో 5 జరగరాని సంఘటనలు జరిగినప్పుడు ఈ ట్రస్ట్ ఆదుకుంటుంది అని చెప్పారు.శాంతాబాయి గారు మాట్లాడుతూ మా గ్రామంలో చాలా మంది రాజకీయ నాయకుల దగ్గర పెద్ద మనుషుల దగ్గర నా బాధను చెప్పాను కానీ ఎవరు పట్టించుకోలేదు ఈ విషయాన్ని తెలుసుకొని మోహన్ రావు పటేల్ గారు స్వయంగా నా ఇంటికి వచ్చి నన్ను ఆదుకుంటూ అన్నందుకు అతనికి ప్రత్యేక ధన్యవాదాలు. రాజకీయ నాయకులు చాలామంది ఉంటారు కానీ ప్రజల కోసం పనిచేసే నాయకుడు మాత్రం మోహన్ రావు పటేల్ గారు అనడం జరిగింది.తను హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సమయంలో షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్ధమై ఏ వస్తువు కూడా మిగలకుండా తను రోడ్డున పడాల్సిన అవసరం వచ్చిందని దాన్ని గుర్తించి మీరు ముందు వచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ముధోల్ మాజీ %వీరా%. బైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాల డెవలప్మెంట్ ప్రధాన కార్యదర్శి పాపిన్వార్ మనోజ్. రామకృష్ణ. గ్రామ పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది

# జహార్ నగర్ మైనార్టీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంతియాజ్ ను సన్మానించిన మైనార్టీ నాయకులు





**తెలంగాణ సేన న్యూస్ /**: జహార్ నగర్ ముస్లిం మైనార్టీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జహార్ నగర్ పిఎస్ లో విధులు నిర్వహించి.బదిలిపైన వెళ్లిన ఎండి ఇంతియాజ్ పి సీ 6635 ను సన్మానించడం జరిగింది. 2019 సంవత్సరం నుండి 2025 వరకు జహార్ నగర పిఎస్ లో గత 6 సంవత్సరాలు విధులు నిర్వహించి బదిలీపైన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ వెళ్ళడం జరిగింది. కోవిడ్ 19 సమయంలో కరోనా ద్వారా చనిపోయిన వ్యక్తుల మృతి దేహాలు దాదాపు 300 పైన కరోనా మృతదేహాలను కుల మతాలకు అతీతంగా అంత్యక్రియలు నిర్వహించినాడు.... మరియు స్థానిక యువకుల ద్వారా కోవిడ్ సమయంలో కరోనా బాధితులకు మందులు అందించడం పేద ప్రజలకు సహాయం చేయడం వంటి సేవలు చేసినారు..జవహర్ నగర్ పీఎస్ పరిధిలో సాయిబాబానగర్ చెందిన ఎండి అలీ మరియు అహ్మద్ ఇద్దరు స్థానిక యువకులు తను ఇచ్చిన సలహాలు సూచనలు ద్వారా 2024 సంవత్సరంలో ఇద్దరు యువకులు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించడం జరిగింది..తాను ఇలాంటి అనేక సేవలు చేసినందున ఎండి ఇంతియాజ్ పిసి 6635 జోహార్ నగర్ ముస్లిం మైనార్టీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జవహర్ నగర్ తొలి మేయర్ మేకల కావ్య చేతుల మీదుగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ జిట్టా శ్రీనివాస్ గారు, సీనియర్ నాయకులు ప్రసాద్ గౌడ్ , మైనారిటీ నాయకులు సాదిక్ , సోషల్ మీడియా కన్వీనర్ అహ్మద్ పాషా స్థానిక యువకులు తదితర నాయకులు పాల్గొన్నారు..

# అవినీతిలో .. అన్నదమ్ములు

**ప్రజల్ని మోసం చేయదంలో దొందు.. దొందే..**

- జడ్చర్లలో కాంగ్రెస్, బిఆర్‌యస్ లపై ఎంపీ అరుణ డా. సెటైర్లు

-అవినీతి మరకలేని నిఖార్సైన పార్టీ బీజేపీ నే అని కితాబు

- మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలోని ప్రేమ్ రంగాగార్డెన్స్ లో అదివారం స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డా..అరుణ, స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే రాంచంద్రారెడ్డి ఘన సన్మానం

- జడ్చర్ల నియోజకవర్గం పెద్దాయపల్లిలో నవోదయ ఏర్పాటుకు, జడ్చర్ల బైపాస్ కోసం కృషి చేసిన ఎంపీ డా.అరుణమ్మ

- ఈ సందర్భంగా ఎంపీ డా. అరుణమ్మ ను ఘనంగా సన్మానించిన జడ్చర్ల నియోజకవర్గ బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు




జడ్చర్ల, తెలంగాణసేన : మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలోని ప్రేమ్ రంగాగార్డెన్స్ లో అదివారం స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డా..అరుణ, స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే రాంచంద్రారెడ్డి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా డా. అరుణమ్మ మాట్లాడుతూ ఇచ్చిన ఎ మాటను నిలబెట్టుకోలేని పార్టీ కాంగ్రెస్ పార్టీ గత పదేళ్లు బిఆర్‌యస్ మోసం చేస్తే.. ఇప్పుడు అధికారంలోకి వచ్చి ఏడాది పాలనలో కాంగ్రెస్ అదే బాటలో పోతోందన్నారు. అధికారంలోకి వచ్చింది మొదలు ఎ ఒక్క హామీ కాంగ్రెస్ నెరవేర్చలేక పోయిందన్నారు. అధికార. లోకి వచ్చింది మొదలు ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రజల్ని మోసం చేస్తూనే ఉందన్నారు. మీకు దమ్ముంటే.. చిత్తశుద్ధి ఉంటే 42 % బీసీ లకే మొత్తం రీస్వేషన్లు అమలు చేయండి అన్నారు. అది చేతగాక ఒక డమ్మీ తీర్మానం పంపి నింద బిజెపి పైన వేస్తామంటే ఊరుకోమన్నారు. కాంగ్రెస్ పార్టీ కి దమ్ముంటే కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని, ఎన్నికలు వచ్చిన ప్రతి సారి ఇలా ఏదోటి ఎత్తుకొని అన్ని వర్గాల ప్రజలను మోసం చేయడం మీకు అలవాటే అన్నారు. అనుభవం లేని రేవంత్ పాలనలో రాష్ట్రం అన్ని రకాలుగా నష్టపోయిందన్నారు.

**మేము చేసేదే.. చెప్తాం**

ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ, అన్ని వర్గాల గురించి ఆలోచించే పార్టీ బీజేపీ అన్ని వర్గాల అభ్యున్నతికి మోదీ ప్రభుత్వం కృషి చేస్తోంది

మా పాలన చూసి ఆకర్షతులవుతున్నారు. అందుకే పది కాలాలపాటు రాజకీయాల్లో ఉండాలి అనుకునే వారు, బీజేపీ లోకి వస్తున్నారు ఈ దేశంలో ప్రజల విశ్వాసాన్ని చురగొన్న పార్టీ ఏదైనా ఉందంటే అది బీజేపీ నే అభివృద్ధి అంతా.. కేంద్రం నిధులతోనే రాష్ట్రంలో జరిగే ప్రతి అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పైసలతోనే గ్రామాల్లో రోడ్డులు వేయిస్తున్నాం, రేషన్ బియ్యం ఇస్తున్నాం, వీడి లైట్స్ మొదలు కిసాన్ సమ్మాన్ నిధులు, ఎరువులపై ఏడాదికి ఎకరానికి 22వేల సబ్సిడీ ఇస్తున్న ఘనత మా ప్రభుత్వానిదే మోదీ , బీజేపీ పాలన చూసే ఇతర పార్టీ లా వారు బీజేపీ లోకి వస్తున్నారన్నారు. తెలంగాణాలో ప్రత్యాన్మయం బీజేపీ నే అని ప్రజలు, రాజకీయ నాయకులు విశ్వశిస్తున్నారు. అలానే ఇవాళ గువ్వల బాలరాజ్ పార్టీ లో చేరారు. గడప గడపకు వెళ్ళండి స్థానికంగా ఉన్న ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామనే భరోసా కార్యకర్తలు కల్పించా అలాంటి వారినే ప్రజలు ఎన్నుకుంటారు. లోకల్ బాడీ లో ప్రజలు పార్టీ లు చూడరు.. మి మి పనితీరునే చూస్తారు. మిమి గ్రామాల్లో స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోండని అన్నారు. ప్రతి గడప, గడపకు వెళ్ళండి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న పనుకున్న వివరించండి. స్థానిక సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలి. ఒక ఎకరాకి ఏడాదిలో 22 వేల సబ్సిడీ కేంద్ర ప్రభుత్వమే ఇస్తోంది. టంచన్ గా రైతుల ఖాతాల్లో కిసాన్ సమ్మాన్ నిధులు వేస్తున్నాం. ధాన్యం కొనుగోలుకు అయ్యే ప్రతి రూపాయిని కేంద్ర ప్రభుత్వమే భరిస్తోంది. మహిళకు ముద్ర, కులవృతులకు విశ్వకర్మ లోన్స్ ఇస్తున్నాం. ఇవ్వన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాసిన బాధ్యత ప్రతి నాయకుడు కార్యకర్తపైనే ఉన్నది. ఇంటికి బీజేపీ కార్యక్రమాన్ని ముమ్మరం చేయండి. నోటిఫికేషన్ కోసం ఎవ్వరు ఏపురు చూడొద్దు. కష్టపడి పని చేస్తే పార్టీ తప్పక గుర్తిస్తుందన్నారు. ప్రతి బిఆర్‌యస్ కార్యకర్తను కలవండి, కాంగ్రెస్ అసంతృప్తి లను కలవండి అని పార్టీ కేడర్ కి ఎంపీ డా..అరుణ దిశానిర్దేశం చేశారు.

# నిమ్మలగడ్డ వీరుల నేల ఉద్యమాలకు పోరుగడ్డ!

**నిర్మల్‌లో జ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయం కోసం మరో పోరు!**




**నిర్మల్:ఆగష్టు 10:తెలంగాణ సేన న్యూస్.:** బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా రాంజీ గోండు వంటి వీరులు తిరగబడి ఉరికంబం ఎక్కిన నిర్మల్ నేల మరోసారి ఉద్యమాలకు సిద్ధమవుతోంది. విద్యార్థులు, మేధావులు, ఉద్యమకారులు కలిసి నిర్మల్‌లో జ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయం స్థాపన కోసం పోరాటానికి సన్నద్ధమవుతున్నారు. ప్రభుత్వాలు దశాబ్దాలుగా ఇస్తున్న హామీలు కేవలం మాటలకే పరిమితం కావడంతో, మరోసారి ఉద్యమ భేరి మోగించడానికి నిర్మల్ ప్రజలు సిద్ధమవుతున్నారు.

హామీల పర్వం – ఆ తర్వాత నిశ్శబ్దం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వెనుకబడిన ప్రాంతంగా గుర్తింపు పొందిన నిర్మల్, చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి కొలువైన పవిత్ర పుణ్యక్షేత్రానికి అతి దగ్గరగా ఉన్నప్పటికీ, ఉన్నత విద్యలో వెనుకబడే ఉంది. 2009లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి నిర్మల్‌లో శ్రీ జ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీ ఇప్పటికీ నెరవేరలేదు. విశ్వవిద్యాలయం కోసం జిల్లా కేంద్రంలో 60 ఎకరాల భూమిని సేకరించినప్పటికీ, పాలకులు ఈ హామీని అమలు చేయడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**రాజకీయాల మధ్య సందిగ్ధత**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఆ సమయంలో మంత్రిగా ఉన్న జోగు రామన్న విశ్వవిద్యాలయాన్ని ఆదిలాబాద్‌కు తరలించడానికి ప్రయత్నించారని ఆరోపణలు ఉన్నాయి. నిర్మల్ ప్రజల తీవ్ర వ్యతిరేకత, ఆందోళనల నేపథ్యంలో ఈ ప్రయత్నాలు ఆగిపోయాయి. అయితే, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన నాయకులు కూడా ఈ సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యారు. బిఎస్‌పి నుండి గెలిచి టిఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు కూడా సమస్య పరిష్కారానికి కృషి చేయలేదన్న విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం మంత్రిగా ఉన్న ఇంద్రకరణ్ రెడ్డి కూడా పీజీ కళాశాలను తరలించేందుకు ప్రయత్నించారని, జిల్లా అభివృద్ధిని పక్కనపెట్టారని విమర్శలు ఎదుర్కొంటున్నారు.

**ఉద్యమాలకు ఊపిరిపోసిన నేల నిర్మల్**

నిర్మల్ జిల్లా ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి కూడా ఊపిరి పోసింది. ఎందరో ఉద్యమకారులు జైళ్ల పాలయ్యారు. ఇంతటి చరిత్ర ఉన్నప్పటికీ, జిల్లాలో పరిశ్రమలు, ఉన్నత విద్యాసంస్థలు లేకపోవడం వెనుకబాటుతనానికి ప్రధాన కారణం. నాయకులు పదవుల కోసం పాకులాడుతున్నారే తప్ప, జిల్లా అభివృద్ధికి కృషి చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. విశ్వవిద్యాలయం కోసం కేటాయించిన భూములు సైతం కబ్జాదారుల చేతుల్లోకి వెళ్తున్నాయని, వాటిపై పాలకులు, అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**సాధన కమిటీ ద్వారా కొత్త పోరాటం**

ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, జ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయం సాధన కమిటీ ఆధ్వర్యంలో మరోసారి ప్రజాస్వామ్యవాదులు, విద్యావంతులు ఉద్యమానికి తెర లేపుతున్నారు. విశ్వవిద్యాలయం సాధించే వరకు పోరాటం కొనసాగించాలని వారు నిర్ణయించారు. అయితే, గతంలో ఉద్యమకారులపై అధికార పార్టీ నాయకులు కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టారని, ఈసారి కూడా అలాంటి ప్రయత్నాలు జరగకుండా పాలకులపై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**ప్రజాప్రతినిధులకు సవాల్**

ప్రస్తుత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వెనకడుగు వేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. పీజీ కళాశాలను తీసుకువస్తామని, భూ కబ్జాదారులను జైలుకు పంపుతామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. దశాబ్దాలుగా నెరవేరని విశ్వవిద్యాలయం కల, పాలకులు ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటారా లేదా అనేది ఇప్పుడు సవాల్‌గా మారింది. నిర్మల్‌లో విశ్వవిద్యాలయం స్థాపించి, జిల్లా అభివృద్ధికి నిజమైన అడుగులు వేయాలని ప్రజలు కోరుతున్నారు. లేకపోతే, మరో పోరాటానికి సిద్ధంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

**వెంక గారి భూమయ్య**
**సీనియర్ జర్నలిస్ట్**
**విశ్లేషణ**
**9848559863**



